# విశ్వపతిగా అయ్యేటందుకు సామగ్రి...... 11-6-70

ఈరోజు సద్గురువారం రోజు విశేషంగా ఎందువలన పిలిచారు? ఈరోజు కుమారీల యొక్క ఏ రోజు? (సమాప్తి సమారోహం) సమాప్తి సమారోహం కాదు, సద్గురువారం రోజు విశేషంగా విశ్వపతిగా అయ్యే శుభ అవినాశి దశ కూర్చునే రోజు. అర్థమైందా! ఈరోజు బాప్‌దాదా విశ్వపతిగా చేసేటందుకు ఏమి సామగ్రి తెచ్చారు? ఏదైనా సమారోహం జరిగేటప్పుడు సామగ్రి కావలసి ఉంటుంది కదా! ఈరోజు విశ్వపతిగా తయారుచేసే సమారోహానికి ఏమి సామగ్రి తెచ్చారు? కిరీటము, సింహాసనం మరియు తిలకం. ఈ మూడింటినీ ధారణ చేసే ధైర్యం ఉందా! 1. కిరీటాన్ని ధరించి, తిలకాన్ని ధరించి సింహాసనంపై విరాజమానం అయ్యేటందుకు ఏమి చేయాలి? వీటిని ధారణ చేసే ధైర్యం ఉంటే ఏమి చేయాలి? 1. త్యాగం 2. తపస్సు మరియు 3. సేవ. తిలకాన్ని ధారణ చేసేటందుకు తపస్సు మరియు కిరీటాన్ని ధారణ చేసేటందుకు త్యాగం మరియు సింహాసనాన్ని పొందేటందుకు సేవ, ఎంత సేవ చేస్తారో అంత ఇప్పుడు కూడా సింహాసనాధికారిగా ఉంటారు మరియు భవిష్యత్తులో కూడా సింహాసనాధికారి అవుతారు. ఈ మూడు విషయాల ద్వారానే మూడింటినీ ధారణ చేయగలరు. ఒకవేళ ఒక ధారణ అయినా తక్కువగా ఉంటే విశ్వపతిగా కాలేరు. అర్థమైందా! ఈ మూడు గుణాలను మీలో సంపూర్ణంగా ధారణ చేశారా? మూడింటిలో ఒకటి కూడా లోపంగా ఉండకూడదు అప్పుడే వీరుడు అని ఏదైతే పేరు పెట్టానో అది సార్ధకమవుతుంది. మూడింటి ప్రతిజ్ఞ చేశారా? వేటిని త్యాగం చేయాలి? అన్నింటికంటే ఉన్నతమైన త్యాగం ఏమిటి? ఇప్పుడు సేవలో ఉపస్థితులు అయి ఉన్నారు కనుక ముఖ్యంగా ధారణ చేయవలసిన విషయం - “నేను” అనేది త్యాగం చేయాలి. నేను చేసాను, నాకు ఇది తెలుసు, నేను ఇది చేయగలను .... ఇలా నేను అనే అభిమానాన్ని త్యాగం చేయాలి. నేను అనే దానికి బదులు బాప్‌దాదా చెప్పిన జ్ఞానం యొక్క విషయాలను వర్ణన చేయండి. నాకు ఇది తెలుసు అని కాదు, బాప్‌దాదా ద్వారా ఇది తెలుసుకున్నాను అని అనాలి. జ్ఞానంలో నడుస్తున్న తర్వాత ఏదైతే స్వ అభిమానం వస్తుందో దానిని కూడా త్యాగం చేయాలి. ఇంత త్యాగవృత్తి మరియు దృష్టి ఉన్నప్పుడే బాబా మరియు దాదా స్మృతిలో ఉంటారు. మరియు నోటితో కూడా అవే మాటలు మాట్లాడతారు. అర్థమైందా! అప్పుడే విశ్వపతిగా కాగలరు. విశ్వ సేవ చేయగలరు. 2. మీ ధారణను అవినాశిగా చేసుకునేటందుకు లేదా స్థిరంగా ఉంచుకునేటందుకు రెండు విషయాలు స్మృతి ఉంచుకోవాలి. అవి ఏమిటి? విశేషంగా కన్యల కోసం చెప్తున్నాను. 1.అన్ని విషయాలలో సింపుల్‌గా (సాధారణంగా) ఉండాలి .2. స్వయాన్ని శాంపిల్‌గా (ఉదాహరణంగా) భావించాలి. మీరు ఎటువంటి ఉదాహరణ అయ్యి చూపిస్తే అనేక ఆత్మలు కూడా ఈ వ్యాపారం చేయడానికి పాత్రులుగా అవుతారు. అందువలనే ఈ రెండు విషయాలను సదా స్మృతిలో ఉంచుకోవాలి. మిమ్మల్ని మీరు ఈవిధమైన శ్రేష్ఠ ఉదాహరణగా చేసుకున్నారా? ఎవరు మంచి ఉదాహరణ అయి చూపిస్తారో వారికి ముద్ర కూడా వేస్తారు. మీరు ఏ ముద్ర వేసుకుని వెళ్తారు? అది ఎప్పుడూ తొలగిపోకూడదు. శివశక్తులు మరియు బ్రహ్మాకుమారీలు అని సాకారంలో నిమిత్తం అయిన పెద్దవారు ఇద్దరూ ఈ ముద్ర వేస్తున్నారు. అందువలన ఇది జ్ఞాపకం ఉంచుకోవాలి - తొలగించుకుంటాం కానీ తొలగిపోం అని. సంస్కారాలలో, సేవలో, సంబంధంలో, అన్ని విషయాలలో స్వయం తొలగించుకుంటాము కానీ తొలగిపోం.


Created by Universal Document Converter

తొలగిపోవటం అనేది బలహీనుల పని. శివశక్తులు తొలగించుకుంటారు కానీ తొలగిపోరు. ఈ విషయాలు స్మృతి ఉంచుకోవాలి. ఈ గ్రూప్‌కి ప్రత్యక్ష పరీక్ష మరలా ఎప్పుడు ఉంటుంది? ఇప్పటి ఫలితం అంతిమ ఫలితం కాదు. ఇప్పుడు పరీక్ష తీసుకోవడానికి వెళ్తున్నారు. తర్వాత ఫలితం చూస్తాను. ఈ గ్రూపు ముందుకు అడుగు వేయగలదు అని బాప్‌దాదా ఆశ పెట్టుకుంటున్నారు. అందువలన ఇప్పుడు కర్మబంధనాలను త్వరగా త్రెంచుకుని మధువనానికి సంపూర్ణ సమర్పణ జరుపుకోవటానికి రావాలని భావించాలి. ఈ లక్ష్యంతో వెళ్ళాలి. ఈ గ్రూపు ద్వారా ఎంతమంది సంపూర్ణ సమర్పణ యొక్క సమారోహం జరుగుతుంది. ఈరోజు మహాబలి అయ్యే విషయాలు వినిపించాను. తర్వాత మహాబలి అవ్వడానికి వస్తే బాప్‌దాదా బాగా అలంకరిస్తారు. అలంకరించి స్వాహా చేస్తారు. ఎంత బాప్‌దాదాకి స్నేహియో అంత సహయోగిగా కూడా అవ్వాలి. ఎప్పుడైతే మీలో సర్వశక్తులు ధారణ చేస్తారో అప్పుడే సహయోగి కాగలరు. అప్పుడు స్వాహా అవ్వటం సహజమవుతుంది. ఏ శక్తి లోపంగా ఉన్నా దానిని ఈరోజే మీలో నింపుకుని వెళ్ళండి. ఏ లోపం వెంట తీసుకువెళ్ళకూడదు. ఇప్పుడు కేవలం కర్మలఖాతా పూర్తి చేసుకోవడానికి వెళ్తున్నారు. సర్వశక్తులను మీలో నింపుకున్నప్పుడే పూర్తి చేసుకోగలరు కదా! ప్రత్యక్షంగా చేసి చూపించినప్పుడే అంతిమ పేపర్ యొక్క నెంబరు లభిస్తుంది.